“మీ సొదరుడు అణచివేతదారుడైనా, లేక అణచివేతకు గురియైన వాడైనా అతనికి మద్దతునివ్వండి”

అనస్ ఇబ్న్ మాలిక్ రదియల్లాహు అన్హు ఉల్లేఖన: “రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: “మీ సొదరుడు అణచివేతదారుడైనా, లేక అణచివేతకు గురియైన వాడైనా అతనికి మద్దతునివ్వండి”. ఒక వ్యక్తి ఇలా అన్నాడు: “ఓ రసూలుల్లాహ్! అతడు అణచివేతకు గురియైన వాడైతే మద్దతు నిస్తాను. కానీ అణచివేతదారునికి ఎలా మద్దతునివ్వాలి?” దానికి ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు: “అతడిని
అణచివేత నుండి ఆపడం ద్వారా, లేదా అతడిని అణచివేత నుండి నిరోధించడం ద్వారా.
నిశ్చయంగా ఇది అతనికి మద్దతునివ్వడం అవుతుంది.” [ప్రామాణికమైన హదీథు] [అల్ బుఖారీ నమోదు చేసినారు:]

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ముస్లిం తన తోటి ముస్లిం సోదరునికి, అతను దౌర్జన్యపరుడైనా (అణచివేతదారుడైనా), అణచివేతకు గురవుతున్నా వాడైనా, అతనికి మద్దతు ఇవ్వమని ఆదేశించారు. అప్పుడు ఒక వ్యక్తి ఇలా అడిగినాడు: “ఓ రసూలుల్లాహ్! అతను అణచివేయబడితే అతని నుండి అన్యాయాన్ని తొలగించడం ద్వారా నేను అతనికి మద్దతు ఇస్తాను, కానీ అతను అణచివేసేవాడైతే? నేను అతనికి ఎలా మద్దతు ఇవ్వగలను?” దానికి ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు: “మీరు అతడిని చేయి పట్టుకుని అతడు హింసకు పాల్బడుట నుండి నిషేధించాలి, అతడిని అదుపు చేయాలి, అతడిని అణచివేత చేయటం నుండి నిరోధించాలి. ఇది అతనితో పాటు ఉండే అతని షైతానుకు మరియు షైతాను యొక్క చెడు ఆఙ్ఞలకు వ్యతిరేకంగా అతనికి మద్దతు ఇచ్చే పద్ధతులలో ఒకటి.

http://www.sunnah.global/hadeeth/te/show/4236